* * * *

ముంబాయి:- ఇండియాలో గో ఎయిర్ విమానాలు తిరిగే పట్టణాలకు వెళ్ళే 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లను ఆగస్టు 10 నుంచి 31వ తేదీ వరకు ఉచితంగా తీసుకుని వెళ్ళాలని నిర్ణయించింది. ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆగస్టు 8 నుంచి గో ఎయిర్ కౌంటర్లలో ఈ ఉచిత టిక్కెట్లను ఆఫర్ చేస్తారు. ప్రయాణానికి కనీసం రెండు రోజుల ముందు టిక్కెట్టును బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే పన్నులను, సర్‌ఛార్జీలను ప్రయాణీకులే భరించాలి. తమ వయస్సుకు సంబంధించిన సర్టిఫికెట్లను చూపిస్తేనే ఈ ఉచిత టిక్కెట్లను ఇస్తారు.

* * * *